ప్రజాశక్తి

శుక్రవారం 15 ఆగస్టు 2025

1



అనంతపురం



శ్రీ సత్యసాయి

కాల వ్యవధిలో 'నక్ష' ప్రక్రియ పూర్తికావాలి

ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నిర్దేశిత కాల వ్యవధిలో పన్నుల బకాయిలు వసూలు చేసి నక్ష ప్రక్రియను పూర్తి చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ నూతన కౌన్సిల్ హాల్‌లో వార్డు ప్లానింగ్, రెగ్యులేషన్ సెక్రటరీలు, వార్డు రెవెన్యూ సెక్రటరీలు, అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో రూ.14 కోట్ల పన్ను బకాయిలు పేరుకుపోగా నక్ష రెండవ విడత కార్యక్రమం ఇప్పటి వరకు 15శాతం మాత్రమే చేశారన్నారు. సెప్టెంబర్ 20వతేదీలోగా నక్ష రెండవ విడత ప్రోగ్రాంతోపాటు మూడో విడత పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఇందులో జాప్యం చేస్తే సహించేది లేదన్నారు. నక్ష పథకం వల్ల ప్రజల ఆస్తులకు రక్షణ ఉండటమేకాక సరిహద్దు గొడవలు శాశ్వతంగా ఉండవన్నారు. ఇందుకోసం తాను ఢిల్లీలో కేంద్ర రూరల్ డెవలప్‌మెంట్ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను కలిసి ప్రతిపాదనలు సమర్పించి నిధులు విడుదల కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు తెలిపారు. వార్డు ప్లానింగ్, రెగ్యులేషన్ సెక్రటరీలు, రెవెన్యూ, వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు సమిష్టిగా సెప్టెంబర్ 20తేదీలోగా సర్వే పూర్తి చేయాలని కోరారు. కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ నక్ష ప్రాజెక్టు అమలుకు అవసరమైన రెండవ విడత డాక్యుమెంటేషన్ ప్రక్రియ ఇప్పటివరకు నగరంలో 15శాతం మాత్రమే జరిగిందన్నారు ఇప్పటికే ఐదువేల నోటీసులు జారీ చేసినట్టుగా టౌన్ ప్లానింగ్ సిబ్బంది పేర్కొంటున్నారు ప్రజలు అవసరమైన డాక్యుమెంట్లను సమర్పిస్తే ఇఆర్‌పి మాడ్యూల్ నుంచి వాటిని సేకరించి సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ బాలస్వామి, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్



ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

ఆర్డీటీ సేవలను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-గుత్తి

నిస్వార్ధకంగా పేదలకు సేవలు అందిస్తున్న ఆర్డీటీ సంస్థకు విదేశీ నిధుల మంజూరుకు సంబంధించి ఎఫ్‌సిఆర్‌ఏను పునరుద్దరించాలని ఆర్డీటీ అభిమాన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆర్డీటీ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అంతకుముందు పట్టణంలోని గాంధీచౌక్ నుంచి భారీ ర్యాలీ నిర్వహించి తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు అంజనప్రసాద్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బండల రామాంజినేయులు, వైసిపి నాయకుడు వెన్నెల వీరాంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి రామదాసు మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థకు సంబంధించిన ఎఫ్‌సిఆర్‌ఏను రెన్యువల్‌ను కేంద్ర ప్రభుత్వం నిలిపివేయడం సరైన పద్ధతి కాదన్నారు. వెంటనే ఎఫ్‌సిఆర్‌ఏను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిటి కె.సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అంజలి, ఆర్డీటీ పాఠశాల ఉపాధ్యాయులు రంగయ్య, రామకృష్ణ, ఎంఆర్‌పిఎస్ నాయకులు అడవి రాముడు, గద్దల రామాంజి, తదితరులు పాల్గొన్నారు.

18న జాబ్ మేళా

అనంతపురం సిటీ : నగరంలోని కోర్టు రోడ్డులో ఉన్న ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో ఘనవి ఎన్ఎం హెచ్‌ఆర్ సొల్యూషన్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారు ఈనెల 18న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పనాధికారి ఎస్.పల్లవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలకు చెందిన 18 నుంచి 30ఏళ్ల మధ్య వయసు కలిగి ఐటిఐ, డిప్లొమా ఉత్తీర్ణులైన యువకులు తమ ఒరిజినల్, జిరాక్స్ సర్టిఫికెట్లతోపాటు ఆధార్, పాన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ పాస్‌బుక్ తీసుకుని రావాలని కోరారు.

పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక పర్యవేక్షణ

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ బాలస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గురువారం నగరంలోని శ్రీనగర్ కాలనీ, రహమత్ నగర్, ప్రభాకర్ స్ట్రీట్, ఆజాద్ నగర్, కళ్యాణదుర్గం సర్వీస్ రోడ్డు, తదితర ప్రాంతాల్లో కమిషనర్ పర్యటించి పారిశుధ్యం పనులను పరిశీలించారు. అనంతరం బళ్లారి రోడ్డు సర్కిల్‌లో ఉన్న అన్నాక్యాంటీన్‌ను తనిఖీ చేశారు. క్యాంటీన్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోజూ నిర్దేశిత సమయంలో ఆహారాన్ని అందించాలన్నారు. అల్పాహారం తింటున్న వారితో నేరుగా మాట్లాడి అన్న క్యాంటీన్ నిర్వాహకుల సేవలపై ఆరాతీశారు. ఆహార విషయంలో స్వచ్ఛత నియమాలు, సమయపాలన పాటించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్యదర్శి పాల్గొన్నారు.


అన్న క్యాంటీన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ బాలాస్వామి

20లోపు రోడ్డు పనులను ప్రారంభించాలి

ఎమ్మెల్యే పరిటాల సునీత

ప్రజాశక్తి-రాప్తాడు

ఈనెల 20వ తేదీలోపు అనంతపురం-తగరకుంట రోడ్డు పనులను ప్రారంభించాలని, లేనిపక్షంలో కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం నుంచి బి.యాలేరు మార్గంలో తోపుదుర్తి, తగరకుంట వరకూ ఉన్న రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనంతపురం నుంచి తగరకుంట రోడ్డులో బి,యాలేరు గ్రామ సమీపంలో 14.2 కిలోమీటర్ల నుంచి 39 కిలోమీటర్ల వరకూ రోడ్డు అధ్వాన్నంగా ఉందన్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి 2021లో ప్రారంభించి 2023లో పూర్తి చేయాల్సి ఉండగా వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అప్పటి ఎమ్మెల్యే ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఆయన సోదరులకు కప్పం కట్టాలంటూ కాంట్రాక్టర్లను బెదిరించడంతో నిలిచిపోయిందని ఆరోపించారు. ముడుపులు చెల్లించలేక ముగ్గురు కాంట్రాక్టర్లు మారారన్నారు. అయినా పనులు మాత్రం పూర్తి కాలేదన్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక పనులు ప్రారంభించమని ఎస్ఇకి చెప్పినా పనులు ప్రారంభించకపోవడం ఏంటని అసహనం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. 20వతేదీలోపు పనులు ప్రారంభించి గడువు కంటే ముందే పనులు పూర్తి చేయకపోతే సంబంధిత కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్టులో పెట్టేందుకు కూడా వెనకాడబోమన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న పరిటాల సునీత

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన 'గెలుపు'

వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి -అనంతపురం

పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ జడ్పిటిసి ఎన్నికల్లో కూటమి అభ్యర్థి గెలవడం బాధాకరమని వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. గురువారం నగరంలోని జిల్లా కేంద్రంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో స్థానిక ఓటర్లను భయభ్రాంతులను చేసి పక్క నియోజకవర్గాల నుంచి టిడిపి కార్యకర్తలను తరలించి రిగ్గింగ్ కు పాల్పడి గెలిచారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ, వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ఒకరోజు ముందు కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని వాపోయారు. ఈ సమావేశంలో ఎపి ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు గౌతమ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అనంత వెంకటరామిరెడ్డి

చికిత్స పొందుతూ మహిళ మృతి

గుత్తి : మండలంలోని రజాపురం గ్రామ శివారులో 67వ జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడిన యల్లమ్మ చికిత్స పొందుతూ గురువారం మృతిచెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. యల్లమ్మ గత కొన్నినెలలుగా రజాపురం గ్రామ శివార్లలో భిక్షాటన చేసుకుంటూ తిరుగుతూ ఉండేది. ఈక్రమంలో ఈనెల 3న రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడిన ఆమెను గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే గుత్తి ఆసుపత్రిలో గత పది రోజులుగా చికిత్స పొందుతూ కోలుకోలేక పరిస్థితి విషమించి యల్లమ్మ మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అనంతపురం డీఎస్పీకి విశిష్ట సేవాపతకం



ప్రజాశక్తి-అనంతపురం క్రైం

శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ అధికారులు, సిబ్బంది చేస్తున్న అంకితభావంతో కూడిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక విశిష్ట సేవాపతకానికి అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ పి.జగదీష్ డీఎస్పీని ప్రత్యేకంగా అభినందించారు. వల్లూరి శ్రీనివాసరావు 1989లో పోలీస్‌శాఖలో ఎస్ఐగా ప్రస్థానాన్ని ప్రారంభించారు. 2004లో సిఐగా, 2014లో డీఎస్పీగా ఉద్యోగోన్నతి పొందారు. తర్వాత నూజివీడు, కందుకూరు, చీరాల, విజయవాడ ఈస్ట్ ప్రాంతాల్లో పని చేశారు. తాజాగా అనంతపురం డీఎస్పీగా విధులు నిర్వర్తించి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు. అంకితభావంతో విధులు నిర్వర్తించినందుకు తన సర్వీస్‌లో చాలా రివార్డులను ఉన్నతాధికారుల నుంచి అందుకున్నారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శిసాపురం రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు పిలుపునిచ్చారు. గురువారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్-ఎస్‌జిఎస్ జూనియర్ కళాశాల నుంచి భగత్‌సింగ్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం దేశంగా మన దేశం ఇన్ని సంవత్సరాలుగా (ఇంత కాలంగా) మనుగడ సాగించడానికి కారణం మన నాయకులు ఎంతో దూరదృష్టితో రచించిన రాజ్యాంగమే అన్నారు. ఈ విషయాన్ని రాజ్యాంగానికి హృదయమైన పీఠిక వివరిస్తుందన్నారు. అలాగే పీఠికలో భారతదేశాన్ని ఎలా తీర్చిదిద్దుకోవాలనే విషయాన్ని సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర అనే భావనలతో వివరించినట్లు తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంతోపాటు ఆలోచన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలో స్వాతంత్ర్యం, అంతస్తులు, అవకాశాల్లోనూ సమానత్వాన్ని చేకూర్చాలని రాజ్యాంగం చెబుతోందన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ చదివి తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు వైటిసి రమేష్ ,డివైఎఫ్ఐ నాయకులు వంశీ, సందీప్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

వందశాతం ఈ క్రాప్ నమోదు పూర్తి చేయాలి

ఉరవకొండ డివిజన్ ఎడిఎ సత్యనారాయణ

ప్రజాశక్తి-ఉరవకొండ

రైతులు సాగు చేసిన పంటలకు వందశాతం ఈక్రాప్ నమోదును పూర్తి చేయాలని ఉరవకొండ వ్యవసాయ శాఖ డివిజన్ ఎడిఎ సత్యనారాయణ సూచించారు. గురువారం విడపనకల్ మండల కేంద్రంలోని రైతులు సాగు చేసిన కంది పొలాలను రైతులతో పరిశీలించారు. ఇందులో భాగంగా రైతు సేవా కేంద్రం చేస్తున్న ఈక్రాప్ నమోదు విధి విధానాలను తనిఖీ చేసి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు రైతుల లబ్ధి పొందాలంటే కచ్చితంగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. ఈ క్రాప్ నమోదు చేసుకోకపోతే పథకాలకు అనర్హులు అవుతారన్నారు. గ్రామాల్లో ఉన్న కౌలు రైతులను గుర్తించి అర్హులందరికీ సీసీఆర్సీ కార్డులు కచ్చితంగా పంపిణీ చేయాలన్నారు. మండలవ్యాప్తంగా అన్నదాత సుఖీభవ అందని రైతులు గ్రీవెన్స్‌లో అర్జీలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య, ఎఇఒ కైలాష్, రైతు సేవాకేంద్రం సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.


పంట నమోదును పరిశీలిస్తున్న ఎడిఎ సత్యనారాయణ

ప్రజాశక్తి
శుక్రవారం 15 ఆగస్టు 2025





నేటి నుంచి స్త్రీశక్తి

◆ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
◆ ఉమ్మడి అనంతపురం జల్లాలో ఏర్పాట్లు



ప్రజాశక్తి -అనంతపురం ప్రతినిధి

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ' స్త్రీశక్తి పథకం' శుక్రవారం లాంఛనంగా ప్రారంభం కానుంది. ఈ మేరకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఉమ్మడి అనంతపురం జల్లాలో అనంతపురం, సత్యసాయి జల్లాలో మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అవసరమైన ఏర్పాట్లను అధికారులు చేశారు.

అనంతలో

అనంతపురం జల్లాలో అనంతపురం, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ ఏడు ఆర్టీసీ డిపోలున్నాయి. నాలుగు బస్టేషన్‌లు ఉండగా మండల కేంద్రాల్లో 16 మైనర్ బస్‌స్టేషన్లు ఉన్నాయి. జిల్లా పరిధిలో మొత్తం 503 గ్రామాలకుగానూ 448 గ్రామాలకు ఆర్టీసీ బస్సు వెలుతోంది. 55 గ్రామాలకు బస్సు సౌకర్యం లేనివి ఉన్నాయి. ఒక్క రోజుకు అనంతపురం జల్లాలో 1.32 లక్షల మంది ప్రయాణికులను ఆర్టీసీ తమ గమన్య స్థానాలకు చేరుస్తోంది. రూట్లు చూసినప్పుడు 184 ఉన్నాయి. ఇవి కాకుండా మరో 35 రూట్లు ఇంటర్ స్టేట్ ఉన్నాయి. జల్లాలో మొత్తం 491 బస్సులున్నాయి. ఇందులో 260 పల్లె వెలుగు బస్సులుండగా, 14 అల్ట్రా పల్లె వెలుగు బస్సులున్నాయి. 113 ఎక్స్‌ప్రెస్‌లు, 27 అల్ట్రా డీలక్స్, 62 సూపర్ లగ్జరీలు, సూపర్ లగ్జరీ 40 హెచ్‌బి

మిగతా 4లో

స్వాతంత్ర్య వేడుకలకు

సర్వం సిద్ధం

◆ ఉమ్మడి జిల్లాలో ఏర్పాట్లు పూర్తి
◆ ముస్తాబైన పరేడ్ మైదానాలు
◆ జెండా ఆవిష్కరణ చేయనున్న మంత్రులు

వార్త 5లో

నాపై ఆరోపణలు ఒక్కటైనా నిరూపించండి..

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

తనపై ఆరోపణలు చేస్తున్న వారు ఒక్కటైనా నిరూపించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సవాల్ విసిరారు. గురువారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ పార్టీలోని నాయకులే కొందరు తనపై కుట్రలు చేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన 14నెలలుగా తనను అప్రతిష్ఠ పాలు చేసేందుకు చేయని ప్రయత్నమంటూ లేదన్నారు. సిపిఐ రామకృష్ణ ఆరోపణలు చేయడం బాధాకారమన్నారు. తనపేరుతోగానీ, కుటుంబసభ్యుల పేరుతోగానీ ఒక్కసెంటు భూమికూడా కొనలేదన్నారు. ఎవైనా వాస్తవాలు ఉంటే నిరూపించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే చికెన్, రేషన్ అక్రమాల ఆడియోల్లో తన పేరు చెప్పారని ఆరోపణలు చేసినా ఒక్కటీ నిరూపితం కాలేదన్నారు. ఆసుపత్రి ఘటనలో మైనార్టీ కుటుంబంతో తనకు పరిచయమే లేదన్నారు. ఆర్యవైశ్యులకు సంబంధించిన భూ వివాదంలోకి కూడా తనను లాగారన్నారు. అది రాప్తాడు నియోజకవర్గానికి సంబంధించిందన్నారు. ఇక బుడబుక్కలవారి స్థల వివాదం అమరనాథ్ చౌదరికి సంబంధించిందన్నారు. ఈ విషయంపై ఎవరి ఇంటి వద్దకు పిలిపించుకుని మాట్లాడారో అందరికీ తెలుసు అన్నారు. తనకు భూకబ్జాలు చేయాల్సిన అవసరం లేదన్నారు. మరోవైపు తనపై విచారణ చేయిస్తున్నానని ఒక నాయకుడు చెబుతున్నాడని, విచారణ చేసి క్లీన్ చిట్ ఇస్తే మంచిదన్నారు. తనకు టికెట్ వచ్చినప్పటి నుంచి ఇబ్బందులు పెడుతూనే ఉన్నారన్నారు. తనకు ఇద్దరు తమ్ముళ్లు ఉన్నా.. ఒక్కరిని కూడా అనంతపురం వైపు రానివ్వలేదన్నారు. అయితే తన బావమరిది ఇంట్లో ఉంటున్న అశోక్ అనే వ్యక్తిపై నిత్యం ఆరోపణలు చేస్తూనే ఉన్నారన్నారు. తాను కొందరిలా ఛైర్మన్‌గా పని చేసి ఆస్తులు సంపాదించుకోలదన్నారు. తనకు సొసైటీలు లేవని, జీరో 8 భూములు రిజిస్ట్రేషన్లు చేయించుకోలేదన్నారు. అయితే 'మీ ఇంటికి-మీ ఎమ్మెల్యే కార్యక్రమం' కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరించుకుంటూ పోతున్నానని, ఇదే కొనసాగితే ఇక్కడే నిలబడతాననే ఆందోళన ఆ నాయకుల్లో ఉందన్నారు. వాళ్లలాగా తాళిబొట్లు తెంచలేదని, ఎవరి మధ్య గొడవలు పెట్టలేదన్నారు. ఇకపోతే ముస్లిములంటే తనకు గౌరవం, అభిమానం ఉందన్నారు. గతంలో ఆయన బీఫామ్‌లు ఎలా తెచ్చుకున్నారో నగర ప్రజలకు తెలుసు అన్నారు. పార్టీలో క్రమశిక్షణ లేని వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.

పులివెందులలో ప్రజాస్వామ్య విజయం



పుట్లూరు : పులివెందుల టిడిపి జడ్పీటీసీ విజయం.. ప్రజాస్వామ్య విజయంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ గురువారం ఒక ప్రకటనలో అభివర్ణించారు. గత వైసిపి ప్రభుత్వం పులివెందులలో ప్రజాస్వామ్యాన్ని తొక్కి, నియంత పాలన సాగించిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలు స్వేచ్ఛగా ఓటేసేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీలు చూడకుండా, మాజీ ముఖ్యమంత్రి జగన్ నియోజకవర్గం అని ఆలోచించకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడం కూడా విజయానికి కారణమైందన్నారు. దాదాపు 30ఏళ్ల తర్వాత ఆ నియోజకవర్గంలో స్వేచ్ఛగా ఓటు వేసిన ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. అంతేగాకుండా ఈ విజయం వైసిపి అధినేత జగన్‌కు చెంపపెట్టు అన్నారు. దీన్ని జీర్ణించుకోలేని జగన్ రాష్ట్ర ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. అనంతరం పులివెందుల రూరల్ జడ్పీటిసి మారెడ్డి లతారెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

'ఫిజికల్ ఎఐ'పై అవగాహన

బుక్కరాయసముద్రం : మండల పరిధిలోని రోటరీపురం గ్రామ వద్ద ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎస్ఆర్ఐటి)లో 'కెరీర్ ఒపోర్చ్యునిటీస్ ఇన్ ఫిసికల్' (ఎఐ) అనే అంశంపై గురువారం అవగాహన కల్పించారు. కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్, సిఎస్ఇ ఎఐ, ఎంఎల్ విభాగాలు, ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ సెల్‌తో కలిసి రోబోటిక్స్‌లో ఉన్న భవిష్యత్ వృత్తి అవకాశాలపై విలువైన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్ఎఎస్ అకడమీ, యూనివర్స్ లింగో ఎఐ లిమిటెడ్ సహ వ్యవస్థాపకులు రూహిబాను, ప్రధాన వక్త ఫక్రుద్దీన్ మహమ్మద్, కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ, ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎం.రంజిత్‌రెడ్డి, విభాగాధిపతులు పి.చిత్రలింగప్ప, పి.వీరప్రకాశ్, ఎస్.భార్గవరెడ్డి, అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వర్షం నీరు నిల్వ లేకుండా చూడాలి

నార్పల : వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో వర్షం నీరు నిల్వ లేకుండా చూడాలని ఎంపిడిఒ మమతాదేవి సూచించారు. గురువారం మండల పరిధిలోని సిద్ధిరాచర్ల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామంలో ఎవరి ఇళ్ల ముందు వారు ఎత్తుగా మట్టి వేసుకోవడంతో రోడ్డుపై నీరు నిలుస్తోందన్నారు. తద్వారా దోమలకు ఆవాసంగా మారుతుందన్నారు. దీంతో రోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. కావున వర్షం నీరు సక్రమంగా చేసుకోవడంతోపాటు తమ ఇళ్లు, పరిసనాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి విద్యార్థుల అటెండెన్స్, రిజిస్టర్ స్టాక్ వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీలో చిన్నారుల కాళ్లకు గాయాలు, దద్దులు ఉండటంతో సమీపంలోని పప్పూరు వైద్యశాలకు తీసుకొచ్చి చికిత్స చేయించాలని అంగన్వాడీ కార్యకర్తకు సూచించారు.

ఇన్‌ఛార్జి ఎఎస్‌డబ్ల్యూఒగా ఎస్.రామునాయక్



అనంతపురం కలెక్టరేట్ : అనంతపురం ఇన్‌ఛార్జి ఎఎస్‌డబ్ల్యూఒగా ఎస్.రామునాయక్ గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఎస్‌డబ్ల్యూఒగా పనిచేస్తున్న దామోదర్‌రెడ్డి డిఎస్‌డబ్ల్యూఒగా ఉగ్యోగోన్నతిపై వెళ్లడంతో బుక్కరాయసముద్రం ఎస్సీ హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తున్న రామునాయక్‌ను ఇన్‌ఛార్జి ఎఎస్‌డబ్ల్యూఒగా నియమిస్తూ ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ ఆదేశాల మేరకు ఇన్‌ఛార్జి సోషల్ వెల్ఫేర్ డీడీ కుష్బూకొఠారి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో రామునాయక్ బాధ్యతలు స్వీకరించారు. పలువురు వార్డెన్లు రామునాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

చెడ్డపేరు రాకూడదనే ఓర్చుకున్నా..

మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

నియోజకవర్గంలో అనేక విషయాలు తన దృష్టికి వచ్చాయి. పార్టీ కోసం చెడ్డపేరు రాకూడదని అన్ని చూసి ఓర్చుకున్నా నన్ను వ్యక్తిగతంగా రాజకీయంగా హననం చేస్తూ మాట్లాడావు చేసిన ఆరోపణలను నిరూపించేదాక వదలను అంటూ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ నగరంలో చోటు చేసుకున్న సంఘటనలపై మాట్లాడాలంటే చాలా ఉన్నాయి. వాటిని పార్టీ చూసుకుంటుంది. సొసైటీ స్థలాలు, జిరో 8 స్థలాలు, తాలిబొట్టు తెంపడాలు, రహంతుల్లా మరణం వంటివి మాట్లాడావు. ఎమ్మెల్యేగానే ఉన్నావు సొసైటీ స్థలాలు ఎక్కడివో తేల్చు, బుడబుక్కల స్థలాలు ఏవైనా నా ప్రమేయం ఉంటే నిరూపించూ. పార్టీ లైన్‌లో ఉన్నాను కాబట్టి మాట్లాడలేదు. టిడిపి జాతీయ కార్యదర్శిగా పని చేస్తున్న తనపై జిల్లా అధ్యక్షుడికి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు ఇచ్చారని చెబుతున్నావు. ఆ విషయాలు పార్టీ తేలుస్తుంది. పార్టీ కోసం నిజంగా పని చేస్తుంటే వస్తున్న ఆరోపణలు రాకుండా చూసుకోవాలని హితవు పలికారు.

'దేశం కోసం మనలో ఒకడు' ప్రీమియర్ షో



ప్రీమియర్ షోను ప్రదర్శిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో డైరెక్టర్ గోపీవర్మ రూపొందించిన 'దేశం కోసం మనలో ఒకడు' సందేశాత్మక లఘు చిత్రం ప్రీమియర్ షో గురువారం ప్రదర్శించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ వీరజవాన్ మురళీనాయక్ జీవిత చరిత్ర ఆధారంగా నిర్మితమైన ఈ చిత్రం దేశభక్తి భావాలను నింపడంతోపాటు యువతలో స్ఫూర్తిని రగిలించేలా ఉందన్నారు. ఆగస్టు 15వతేదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చిత్రం అధికారికంగా విడుదల కానుందన్నారు. రేపటి రోజు యూట్యూబ్ ఛానల్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గోపీవర్మ, విశ్రాంత ప్రిన్సిపాల్ మేజర్ మురళీధర్‌రావు, నటుడు రాజశేఖర్, అనంతపురం ఫిలిం సొసైటీ అధ్యక్షులు రషీద్‌బాషా, ఆర్ట్స్ కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ రామాంజనేయులు, తోట బాలన్న, నటుడు జి.సూర్య నాగేంద్ర, వేణు, నవీన్, ఆర్ట్స్ కళాశాల ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

'రీ కాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో'



రీ కాలింగ్ చంద్రబాబు కార్యక్రమంలో మహిళలు

యల్లనూరు : మండల పరిధిలోని బొప్పేపల్లి, కూచువారిపల్లి, బక్కాపురం, ఆరవేడు, కొడవండ్లపల్లి గ్రామాల్లో వైసిపి మండల కన్వీనర్ శివశంకర్ ఆధ్వర్యంలో గురువారం రీ కాలింగ్ చంద్రబాబు మేనిపెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ మేనిఫెస్టో.. చేస్తున్న మోసాలపై వివరించారు. ఈకార్యక్రమంలో వైసిపి విష్ణునారాయణ, నాగరంగయ్య, కొండుగారికుంట నారాయణస్వామి, వాసాపురం మస్తాన్, రమేష్‌బాబు, బొప్పేపల్లి సుబ్బారెడ్డి, కూచువారిపల్లి వెంకటేష్‌నాయుడు, రామాంజిప్రతాప్, జీసీ.పల్లి ఓబులారెడ్డి, శ్రీనివాసులు, మనోహర్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



నీటి పంపింగ్‌ను పరిశీలిస్తున్న కె.రామకృష్ణ

ప్రజాశక్తి-ఉరవకొండ

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు. గురువారం అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం రాగులుపాడు గ్రామ వద్ద హంద్రీనీవా లిఫ్ట్ ఇరిగేషన్ (పంప్‌హౌస్)ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసంవత్సరం బడ్జెట్ లో హంద్రీనీవాకు రూ.3వేల కోట్లు కేటాయించి హంద్రీనీవా విస్తీర్ణ పనులు చేపట్టడాన్ని హర్షిస్తున్నామన్నారు. హంద్రీనీవా కాలువకు చంద్రబాబు 1995లో శంకుస్థాపన చేశారని, 30ఏళ్లు కావస్తున్నా ఇప్పటికీ పిల్ల కాలువలు నిర్మాణం చేయకపోవడం బాధాకర మన్నారు. అంతేగాకుండా గాలేరు, నగరి, వెలుగొండ ప్రాజెక్టులు కూడా ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు. వెనకబడిన రాయలసీమ, ప్రకాశం జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీటిని అందించకుండా రూ.వేల కోట్లతో పోలవరం, బనకచర్ల ఎత్తిపోతల ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇది కేవలం కాంట్రాక్టర్ల కోసమేనని రైతులకు ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు. పోలవరం ఎత్తు తగ్గించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నా మన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో, నిర్మాణ దశలో ఉన్న ప్రాజెక్టులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి పూర్తి చేసిన తర్వాతనే కొత్త ప్రాజెక్టులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, తాలూకా కార్యదర్శి మల్లికార్జున, నాయకులు సుల్తాన్, సంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణాష్టమి వేడుకలు



శ్రీచైతన్యలో రాధాకృష్ణుల వేషధారుణలో చిన్నారులు

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని కోర్టు రోడ్డులో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో ముందుస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజిఎం సుబ్బారెడ్డి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో విద్యార్థినీ, విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం, డీన్‌లు చిరంజీవి, సిరాజుద్దీన్, అకాడమీ కోఆర్డినేటర్ ఇర్షాద్, ఎఒ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

సాయి విజ్ఞాన్ పాఠశాలలో..

నగరంలోని మూడో రోడ్డులో ఉన్న సాయివిజ్ఞాన్ పాఠశాలలో ముందస్తుగా గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు ఎంపి శ్రీనివాసులు, సి.కరుణాకర్, ప్రధానోపాధ్యాయులు జి.లావణ్య శ్రీకృష్ణాష్టమి విశిష్టత విద్యార్థులకు చక్కగా వివరించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, సత్యభామ, సీత, రాముడు, గోపికలు, తదితర అలంకరణలో అలరించారు. పూజల అనంతరం పిల్లలకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

మాంటిస్సోరిలో...

నగరంలోని సంఘమేష్ నగర్, గుత్తి రోడ్డులో ఉన్న మాంటిస్సోరి పాఠశాలలలో గురువారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా చిన్నారులు కృష్ణుడు, యశోద వేషధారుణల్లో అలరించారు. చిన్నికృషుణులతో ఉట్టి కొట్టించారు. అనంతరం విద్యార్థులకు పాఠశాలల కరస్పాండెంట్ సి.సూర్యనారాయణరెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల కార్యదర్శి కె.మాధవి, ప్రిన్సిపాళ్లు రమాదేవి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

మాస్టర్ మైండ్‌లో..

రాజీవ్‌కాలనీలో శ్రీ మాస్టర్ మైండ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాంత అధ్యాపకులు రామకృష్ణారెడ్డి కృష్ణాష్టమి విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.గౌసియాభాను, ఉపాధ్యాయ ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

పులివెందుల ఫలితం.. ప్రజాస్వామ్య విజయం

రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

ప్రజాశక్తి-కణేకల్లు

కడప జిల్లాలోని పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల ఫలితం.. ప్రజాస్వామ్య విజయం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. పులివెందులలో వైసిపి నియంత జగన్ బలం ఓ డొల్ల అని ఈ ఫలితంతో తేలిపోయిందని స్పష్టం చేశారు. కణేకల్లులో గురువారం జరిగిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(సింగిల్‌విండో) నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యాక్రమానికి కాలవ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పులివెందులలో తనకు ఎంతో బలం ఉందని, ఇన్నాళ్లు మూసిపెట్టి మాయ చేస్తూ వచ్చిన జగన్, వైసిపికి ఈ ఎన్నిక ఓ కనువిప్పు కావాలన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసీ ఎన్నికల్లో టిడిపి విజయభేరి మోగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం టిడిపి శ్రేణులు, ప్రజాస్వామ్యవాదులు ఆనందించదగ్గ విషయమన్నారు. ముఖ్యంగా టిడిపి నాయకత్వం గట్టిగా నిలబడి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించిందన్నారు. టిడిపి అభ్యర్థులు తిరుగులేని మెజారిటీతో గెలుపొందడం ఆహ్వానించ తగ్గ పరిణామం అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పులివెందుల వాసులు గట్టిగా నమ్ముతున్నారనడానికి ఈ ఎన్నికలే నిదర్శనమన్నారు. గడచిన మూడున్నర దశాబ్దాల కాలంలో ఇక్కడ అడుగడుగునా ఆరాచకాలు సృష్టిస్తూ వచ్చారని



రాష్ట్ర ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులుకు చిత్రపటం అందజేస్తున్న టిడిపి నాయకులు

విమర్శించారు. జగన్ నియోజకవర్గంలో ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే..! పులివెందుల ప్రజల తీర్పు ఏవిధంగా ఉంటుందో అనటానికి ఈ ఫలితమే పెద్ద ఉదాహరణ అన్నారు. జగన్ అరాచక విధానాలపై పులివెందుల ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో అర్థం అవుతోందన్నారు. ఈ ఎన్నికల్లో టిడిపి గెలిచిందని అనేదాని కన్నా... ప్రజాస్వామ్యం గెలిచింది., పులివెందుల ప్రజలు గెలిచారనడం సబబుగా ఉంటుందన్నారు. కడప జిల్లాలో టిడిపి ఎంత బలంగా ఉందో రెండు ఉప ఎన్నికల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. జగన్ హయాంలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తే ఎంత అరాచకంగా ఆ పార్టీ నాయకులు వ్యవహరించారో చూశామని గుర్తు చేశారు. ఆనాడు టిడిపి, బిజెపి, జనసేన, కమ్యూనిస్టు పార్టీలు కనీసం నామినేషన్ వేసే పరిస్థితి కూడా లేదన్నారు. కూటమి పాలనలో నేడు ఏకంగా 11 మంది స్వేచ్ఛగా నామినేషన్లు వేశారంటే..! ఎన్నికలు ఎంత ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయో అర్థం చేసుకోవచ్చన్నారు. 30 ఏళ్ల తరువాత స్వేచ్ఛగా ఓటు వేయగలిగానని, ఓటరు తన అభిప్రాయాన్ని స్లిప్ రూపంలో రాయడం గమనిస్తే.. ఈ ఫలితాలు ప్రజాస్వామికవాదులకు గొప్ప ఊరటని స్తాయని భావిస్తున్నామని తెలిపారు.

టిడిపి విజయంపై సంబరాలు

రాయదుర్గం : కడప జిల్లాలో జరిగిన ఉప ఎన్నికల్లో రెండు జడ్పీటీసీ స్థానాలను టిడిపి కైవసం చేసుకోవడంతో పట్టణంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. వినాయక కూడలిలో బాణసంచా పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు నాగరాజు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్లు మహబూబ్‌బాషా, గాజుల వెంకటేశులు, కౌన్సిలర్లు ప్రశాంతి, జ్యోతి, మాజీ కౌన్సిలర్లు భారతి, ధనార్జున, తిప్పేస్వామి, నాయకులు శంకర్, వెంకటేశులు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సిద్ధం

ఉమ్మడి జిల్లాలో ఏర్పాట్లు పూర్తి.. ముస్తాబైన పరేడ్ మైదానాలు.. జెండా ఆవిష్కరణ చేయనున్న మంత్రులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్/పుట్టపర్తి అర్బన్

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. పోలీసు పరేడ్ మైదానాలను అందంగా ముస్తాబు చేశారు. మైదానాల చుట్టూ త్రివర్ణ పతాకాలతో అలంకరించారు. ఆయా జిల్లా కేంద్రాల్లో జరిగే వేడుకల్లో మంత్రులు జెండా ఆవిష్కరణ చేయనున్నారు. అనంతపురం జిల్లాలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జెండా ఆవిష్కరణ చేయనున్నారు.

అనంతపురం కలెక్టరేట్ : అనంతపురం నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడుతో కలిసి ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడారు. మంత్రి పయ్యావుల కేశవ్ జాతీయ పతాకావిష్కరణ, పరేడ్ కమాండ్‌తో రాష్ట్రీయ సెల్యూట్ సమర్పణ, మార్చ్ ఫాస్ట్, శకటాల ప్రదర్శన, విద్యార్థుల



అనంతపురంలో ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి కలెక్టర్

సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ తదితర అన్ని కార్యక్రమాలను సజావుగా నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. వేడుకలు వచ్చే విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ టిఎస్.చేతన్, ఎస్పీ రత్న పేర్కొన్నారు. గురువారం ఉదయం పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్పీ మాట్లాడుతూ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం ఉదయం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ప్రారంభం అవుతాయన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా వేడుకలను పూర్తి స్థాయిలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, డిఇఒ కిష్టప్ప, పుట్టపర్తి డీఎస్పీ విజయ్ కుమార్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ఐలు వలి, మహేష్ పాల్గొన్నారు.



పుట్టపర్తిలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

మొదటి పేజి తరువాయి

నేటి నుంచి స్త్రీశక్తి


బస్సులు ఆరు, ఇంద్ర బస్సులు ఏడు, వెన్నెలు రెండు బస్సులున్నాయి. అనంతపురం జిల్లా పరిధిలో మొత్తం 13.35 లక్షల మంది మహిళలున్నారు.

సత్యసాయి జిల్లా

సత్యసాయి జిల్లాలో పుట్టపర్తి, కదిరి, హిందూపురం, ధర్మవరం, మడకశిర, పెనుకొండ ఆరు డిపోలున్నాయి. వీటి పరిధిలో మొత్తం 344 బస్సులు నడుస్తున్నాయి. ఇందులో పల్లె వెలుగు 194, అల్ట్రా పల్లె వెలుగు 14, ఎక్స్‌ప్రెస్‌లు 194 , అంతర్ రాష్ట్ర సర్వీసులు 33 ఉన్నాయి. ఈ జిల్లా పరిధిలో 9.12 లక్షల మంది మహిళలున్నారు.

ప్రత్యేక ఏర్పాట్లు

రాష్ట్రంలో తొలిసారిగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి ప్రారంభించనుంది. ఈ మేరకు రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో ముందు జాగ్రత్త చర్యలను ఆర్టీసీ అధికారులు తీసుకున్నారు. మహిళలకు ప్రత్యేకంగా సీట్ల కేటాయింపు చేశారు. వాటికి పచ్చ రుంగు వేశారు. అదే విధంగా ఎక్కడా ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఉండే విధంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల నుంచి సిబ్బందికి సూచనలు చేశారు.



ప్రకాష్‌నాయుడును అభినందిస్తున్న దగ్గుపాటి

ప్రభుత్వానికి మంచిపేరు తేవాలి

కార్పొరేషన్ల ఛైర్మన్లకు ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రభుత్వానికి మంచిపేరు వచ్చేలా పని చేయాలని ఇటీవల కార్పొరేషన్ల ఛైర్మన్లుగా ఎంపికైన వారికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఈమేరకు మాంసాభివృద్ధి సంస్థ కార్పొరేషన్ ఛైర్మన్ చంద్రదండు ప్రకాష్‌నాయుడు, వీరశైవ లింగాయత, లింగ బలిజ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ తుల్జాపూర్ స్వప్న, విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ ఛైర్మన్ గడిపూటి నారాయణస్వామి, ఆరెకటిక ఫెడరేషన్ ఛైర్మన్ హరికృష్ణ గురువారం నగరంలోని కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే సన్మానించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతో మంది పోటీ ఉన్నా ప్రభుత్వం మీపై నమ్మకంతో పదవులు ఇచ్చిందన్నారు. మీరు కూడా కష్టపడి పని చేసి ప్రభుత్వానికి మంచి తీసుకుని రావాలని సూచించారు.

జగన్‌ను కలిసిన జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల : మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి తనయుడు ప్రణయ్‌రెడ్డి వివాహ వేడుకకు హాజరైన మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను మాజీ ఎమ్మెల్యే జగన్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్కను అందజేశారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

బెళుగుప్ప : మండల స్థానిక పిఎసిఎస్ కార్యాలయం నందు రైతులకు సమాచార హక్కు చట్టం 2005 మరియు పంటల భీమ పై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ జిల్లా మేనేజర్ సిద్దేశ్వర్, డివిజనల్ మేనేజర్ నబిరసూల్ మరియు సీఈవో ఎస్ .పాండురంగా ఆవులన్న ఈ సి ఓమల్లికార్జున పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. రైతులకు సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కల్పించారు. అనంతరం పంటల బీమా పథకం 2025 ముఖ్య ఉద్దేశం తెలిపారు. రైతులు కంది పంటకు ఎకరానికి రూ. 80 ప్రీమియం చెల్లించాలని, ప్రీమియం చెల్లించి పంటలు భీమ పొందాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



'శ్రీచైతన్య టెక్నో'లో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్న సిబ్బంది

'శ్రీచైతన్య టెక్నో'లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

ఈ నెల 16వ తేదీ శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గురువారం పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీచైతన్య పాఠశాలల ఎజిఎం సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ ఫిలిప్‌కుమార్, డీన్ తిప్పారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లిదండ్రులు తమ చిన్నారులకు ఇంటి వద్దే రాధ, కృష్ణుని వేషధారణలో అలంకరించి పాఠశాలకు తీసుకొచ్చారు. దీంతో ఉపాధ్యాయ బృందం, సిబ్బంది చిన్నారుల చేత నృత్యాలు, వివిధ కార్యక్రమాలు చేయించారు. చివరగా అందరికీ స్వామి వారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రైమరీ ఇన్‌ఛార్జి లీలావతి, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి హేమలత, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'స్త్రీ శక్తి' అమలుకు ఏర్పాట్లు పూర్తి

తాడిపత్రి డిఎం బి.మురళీధర్

ప్రజాశక్తి-యల్లనూరు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్త్రీ శక్తి పథకం అమలుకు తాడిపత్రి ఆర్టీసీ డిపో పరిధిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డిఎం మురళీధర్ తెలిపారు. శుక్రవారం నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్లు చెప్పారు. మహిళా ప్రయాణికులు ఆధార్, రేషన్, ఓటరు కార్డుల్లో ఏదైని ఒక గుర్తింపు కార్డును వారి వద్ద ఉంచుకోవాలన్నారు. తాడిపత్రి డిపో నుంచి పల్లె వెలుగు, ఆల్ట్రా డీలక్స్, సప్తగిరి ఎక్స్‌ప్రెస్, ఆల్ట్రా, లగ్జరీ, ఆల్ట్రా లగ్జరీ, సూపర్ లగ్జరీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వర్తిసుందన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

మడకశిర రూరల్ : మండలంలోని కదిరేపల్లి సెయింట్ ఆన్స్ పాఠశాలలో గురువారం సిడిపిఒ నాగమల్లేశ్వరి ఆధ్వ ర్యంలో విద్యార్థులకు చిత్రలేఖ పోటీలు నిర్వహిం చారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశా రు. కార్యక్రమంలో హెచ్‌ఎం జాస్మిన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీదేవి, అంగన్వాడీ కార్య కర్త ప్రభావతి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

భూ రికార్డులకు ఆధార్ లింకు చేసుకోవాలి

పామిడి : రైతులు తప్పనిసరిగా తమ భూ రికార్డులకు ఆధార్ లింకు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నదాత సుఖీభవ ప్రక్రియలో రైతుల పేర్లు వెరిఫికేషన్‌కి రాలేదంటే వారి భూమి రెవెన్యూ వెబ్‌ల్యాండ్‌లో ఆధార్ తో జత కాలేదని అర్థం అన్నారు. అలాంటి వారు సంబంధిత రెవెన్యూ అధికారిని సంప్రదించి తమ ఆధార్‌ను వెబ్ ల్యాండ్‌లో లింకు చేసుకోవాలని కోరారు.

200 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన


ప్రజాశక్తి-అనంతపురం


నగరంలోని రావూస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు గురువారం నగరంలో 200 జాతీయ పతాకాన్ని ప్రదర్శించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ ఎస్.మాధవరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావం, స్వాతంత్ర్య స్ఫూర్తిని పెంపొందించేందుకు జాతీయ పతాకాన్ని ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడమే కాకుండా జాతీయ నాయకులను స్మరించుకున్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



200 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న రావూస్ విద్యార్థులు


దేవర రాము
బీజేపీ మండల అధ్యక్షులు, తాడిమర్రి
ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవం,
మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
అనునిత్యం ప్రజా సమస్యల పట్ల స్పందిస్తూ, శ్రామిక వర్గ ప్రజల పక్షపాతిగా వారి సమస్యలు వెలుగులోకి తెస్తూ,
సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి కి 45వ వార్షికోత్సవం మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
గొంగంటి రమేష్
కురువసంఘం
జిల్లా ప్రధాన కార్యదర్శి, తాడిమర్రి


రామచంద్ర
ఎమ్.ఇ.ఒ-2,
గుమ్మగట్ట
ఇ.వెంకటయ్య
హెచ్.ఎమ్,
గుమ్మగట్ట
ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవం,
మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
మండల ప్రజలకు, అధికారులకు, మిత్రులకు అభిమానులకు, "స్వాతంత్ర్య దినోత్సవ" శుభాకాంక్షలు మరియు ప్రజల పక్షాన పోరాటం చేస్తూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గదర్శిగా ఉన్న "ప్రజాశక్తి" దినపత్రికకు 45వ వార్షికోత్సవం శుభాకాంక్షలు.
బి.హనుమక్క
మిడ్డెమిల్స్ ఏజన్సీ, బి.టి.ప్రాజెక్టు,
గుమ్మగట్ట మండలం
గౌరమ్మ
బి.టి.ప్రాజెక్టు,
గుమ్మగట్ట మండలం
అనిత
బి.టి.ప్రాజెక్టు,
గుమ్మగట్ట మండలం


అలివేలమ్మ
ఎం.పి.డి.ఓ
పుట్లూరు మం॥.
తులసి ప్రసాద్
ఏ.పి.ఓ
పుట్లూరు మం॥.
అంజన్ కుమార్
ఈ.సీ
పుట్లూరు మం॥.
ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
ప్రజాశక్తి దిన దినాభివృద్ధి చెందుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షంగా నిలుస్తూ ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగెత్తి చాటుతూ... 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు, రైతు సోదరులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, కార్యకర్తలకు,శుభాకాంక్షలు...
పి.శంకర్ టి.ఎ.,
ఎ.ఆంజినేయ టి.ఎ.,
పి.బి.రామాంజినేయులు టి.ఎ.,
యస్.అంకాలమ్మ టి.ఎ.,
బి.రామాంజుల రెడ్డి బి.ఎఫ్.టి
జె.ప్రసాద్ బి.ఎఫ్.టి
పి.సల్మాన్ బి.ఎఫ్.టి
యస్.రహంతుల్లా సి.ఒ.,
వి.నాగేంద్ర సి.ఒ.,
వై.సునీత సి.ఒ.,
ఆదినారాయణ ఫీల్డ్ అసిస్టెంట్, అరకటివేముల
ఎమ్.జ్యోతి ఫీల్డ్ అసిస్టెంట్, బాలాపురం
డి.భవాని ఫీల్డ్ అసిస్టెంట్, బాలాపురం
కె.వినోద్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్, సి.వెంగన్నపల్లి
కె.సురేష్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్, చాలివేముల
జి.హరినాథ ఫీల్డ్ అసిస్టెంట్, చెర్లోపల్లి
పి.లింగమ్మ ఫీల్డ్ అసిస్టెంట్, గరుగుచింతలపల్లి
జె.రావన్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్, దోశలేడు
డి.నబీరసూల్ ఫీల్డ్ అసిస్టెంట్, వెల్కుట్ల
పి.పుల్లారెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్, గాండ్లపాడు
మంజునాథ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్, జంగంరెడ్డిపేట
ఎమ్.శివరామరాజు ఫీల్డ్ అసిస్టెంట్, కడవకల్లు
వై.నాగమునేంద్ర ఫీల్డ్ అసిస్టెంట్, కందికాపుల
పి.ప్రవీన్ కుమార్ నాయుడు ఫీల్డ్ అసిస్టెంట్, కోమటికుంట్ల
ఎన్.శివయ్య ఫీల్డ్ అసిస్టెంట్, ఎ.కొండాపురం
ఎ.చంద్రమోహన్ ఫీల్డ్ అసిస్టెంట్, కుమ్మనమల
ఎ.శివశంకర్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్, మడ్డిపల్లి
ఎం.రాజశేఖర ఫీల్డ్ అసిస్టెంట్, మడుగుపల్లి
కె.నాగతేజశ్వర రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్, పుట్లూరు
బి.విశ్వనాథ ఫీల్డ్ అసిస్టెంట్, రంగరాజుకుంట
బి.మనోహర్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్, యస్.గూడూరు
టి.కుళ్ళాయప్ప ఫీల్డ్ అసిస్టెంట్, సూరేపల్లి
టి.చంద్రకళ ఫీల్డ్ అసిస్టెంట్, తక్కాల్లపల్లి


డా॥వి.వినోద్ కుమార్ గారు
జిల్లా కలెక్టర్, అనంతపురం
శివ్ నారాయణ్ శర్మ గారు
జాయింట్ కలెక్టర్ మరియు అహుడ వైస్ ఛైర్మన్, అనంతపురం
శ్రీమతి ఉమామహేశ్వరమ్మ గారు
జిల్లా వ్యవసాయ అధికారిణి
స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు
అన్ని వర్గాల ప్రజల అభిరాభిమానాలు చూరగొంటూ..
45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న "ప్రజాశక్తి" దిన పత్రికకు, అభిమానులు, సిబ్బందికి శుభాకాంక్షలు. మరియు జిల్లా రైతు సోదరులకు, ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు స్వాతంత్ర్య దినతోృవం శుభాకాంక్షలు.
శ్రీమతి పెన్నేశ్వరి గారు
జిల్లా మేనేజర్, ఏ.పీ. మార్క్‌ఫెడ్,
అనంతపురం
AP Markfed Staff Anantapaur (D.t)


శేషారెడ్డి
తహాశీల్దార్
పుట్లూరు మం॥.
మహబూబ్ బాషా
డిప్యూటీ తహాశీల్దార్
పుట్లూరు మం॥.
మధుసూదన్ రెడ్డి
ఆర్.ఐ.,
పుట్లూరు మం॥.
ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవం,
మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
వాస్తవాలను వెలుగులోకి తెస్తూ ప్రజాశక్తి పత్రిక దినదినాభివృద్ధి చెందుతున్న సందర్భంగా ప్రజాశక్తి దినపత్రికకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.. భవిష్యత్తులో పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆశిస్తూ... ప్రజాశక్తి పాఠకులకు శుభాకాంక్షలు.
నారాయణమ్మ సీనియర్ అసిస్టెంట్ పుట్లూరు మం॥
నరసమ్మ జూనియర్ అసిస్టెంట్ పుట్లూరు మం॥
వెంకటనారాయణ వి.ఆర్.ఓ., పుట్లూరు
నరసింహులు వి.ఆర్.ఓ., వెలుట్ల
రామాంజినమ్మ వి.ఆర్.ఓ., కుమ్మనమల
సుకన్య వి.ఆర్.ఓ., బాలాపురం
శివప్రసాద్ రావు వి.ఆర్.ఓ., ఎస్.గూడూరు
భాస్కర్ రెడ్డి వి.ఆర్.ఓ., గాండ్లపాడు
శ్రీనివాసులు వి.ఆర్.ఓ., మడ్డిపల్లి
ప్రభాకర వి.ఆర్.ఓ., చెర్లోపల్లి
శ్యామల వి.ఆర్.ఓ., కడవకల్లు
రామక్రిష్ణ వి.ఆర్.ఓ., అరకటి వేముల
రామాంజినేయులు వి.ఆర్.ఓ., కోమటికుంట్ల
మండల డీలర్లు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది


స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
HAPPY INDEPENDENCE DAY
జిల్లా ప్రజలకు, అధికారులకు, మిత్రులకు,
ప్రజాప్రతినిధులకు అభిమానులకు,
"స్వాతంత్ర్య దినోత్సవ" శుభాకాంక్షలు
మరియు
ప్రజల పక్షాన పోరాటం చేస్తూ..
ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గదర్శిగా ఉన్న
"ప్రజాశక్తి" దినపత్రికకు 45వ వార్షికోత్సవం శుభాకాంక్షలు.
15 august
ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజలపక్షం
45వ
వార్షికోత్సవం
మీ శ్రేయోభిలాషి, అనంతపురం

మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం

ఉచిత ప్రయాణానికి నేటి నుంచే శ్రీకారం : మంత్రి సవిత

ప్రజాశక్తి-పెనుకొండ

ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నామని మంత్రి ఎస్.సవిత తెలిపారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శుక్రవారం నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం పథకానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. ఇందుకోసం జిల్లాలో 350 బస్సులు సిద్ధం చేశామన్నారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, అల్ట్రా ఎక్స్‌ప్రెస్ వంటి 5 రకాల బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చు అన్నారు. ఆధార్, ఓటరు, రేషన్ కార్డు వంటి ప్రభుత్వ గుర్తింపు కార్డులు తప్పనిసరిగా వెంట ఉండాలన్నారు. జిల్లాలో రోజుకు 35 వేల మంది మహిళలు ఉచిత ప్రయాణం సాగించే అవకాశం ఉందన్నారు. ఇందుకోసం జిల్లాలో రూ. 120 కోట్లు వ్యయం చేస్తోందన్నారు. ఉచిత ప్రయాణ పథకం మహిళా ఉద్యోగులకు వర్తింపజేశామన్నారు. అన్ని రంగాల్లో మహిళల అభ్యున్నతే సిఎం చంద్రబాబు లక్ష్యమన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి సవిత

రేపు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు

సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలను ఈ నెల 16వ తేదీ రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి సవిత తెలిపారు. గౌతు లచ్చన్న అణగారిన జాతులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి అన్నారు. భావితరాలకు గుర్తుండేలా ఆయన జయంతి ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. మహాత్మగాంధీ పిలుపు మేరకు గౌతు లచ్చన్న 21వ ఏటా స్వాతంత్ర్యోద్యమంలోకి వెళ్లారన్నారు. ఎన్నో పర్యాయాలు జైలుకెళ్లారన్నారు. 1952లో సోంపేట నియోజకవర్గం నుంచి గెలుపొంది మద్రాసు రాష్ట్ర శాసనసభలో తొలిసారిగా అడుగు పెట్టారన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటులో కీలక పాత్ర పోషించారన్నారు. టంగుటూరు ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పని చేశారన్నారు. ఆ తర్వాత రాజకీయాల నుంచి వైదొలిగి బడుగు వర్గాల సంక్షేమానికి కృషి చేశారన్నారు. 2006 ఏప్రిల్ 19వ తేదీ కన్నుమూశారన్నారు. కార్యదక్షత, ఉక్కు సంకల్పం వల్లే గౌతు లచ్చన్నకు సర్దార్ అనే బిరుదు వచ్చిందన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రభుత్వం గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తోందన్నారు.



యూరియా కోసం రైతు సేవా కేంద్రం వద్ద వేచి ఉన్న రైతులు, అధికారులు రావడం ఆలస్యం కావడంతో వరుసలో ఉంచిన టవళ్లు

యూరియా కోసం రైతుల పడిగాపులు

ప్రజాశక్తి-బొమ్మనహాల్

యూరియా కోసం మండలంలోని రైతు సేవా కేంద్రాల వద్ద గురువారం రైతులు క్యూ కట్టి పడిగాపులు కాస్తున్నారు. రైతు సేవా కేంద్రాలకు యూరియా వచ్చిందని తెలుసుకున్న రైతులు హుటాహుటిన అక్కడికి చేరుకుని బారులు తీరారు. చాలా సేపు వేచి చూసిన రైతులు అలసిపోయి కాస్త సేద తీరేందుకు వారికి సంబంధించిన టవళ్లు, పాసుపుస్తకాలు, ఆధార్ కార్డులు క్యూలో పెట్టి అధికారుల కోసం ఎదురుచూశారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో అధికారులు రావడంతో ఒక్కసారిగా రైతుల క్యూ మరింత పెరిగిపోయింది. మండలంలో ఏటా సరాసరి 40 లారీల యూరియా ఉపయోగించే వారిని, ఈ ఏడాది ఇప్పటి వరకూ 10 లారీల యూరియా మాత్రమే వచ్చిందని, దీంతో యూరియా కొరత తీవ్రమైంది. వచ్చిన యూరియాను రైతుకు రెండు బస్తాల చొప్పున పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి సాయికుమార్ తెలిపారు. యూరియా కొరతపై రాయదుర్గం ఎడి మాట్లాడుతూ నానో యూరియా వినియోగించాలని సూచించారు. దీనిపై రైతులు స్పందిస్తూ నాట్లు వేసిన తర్వాత నానో యూరియా అవసరమవుతుంది, నాట్లు వేయడానికి ముందు యూరియా వేయాలి కావున అవసరం మేరకు యూరియా తెప్పించాలని కోరారు.

రోగులకు సరైన వైద్యం అందకపోతే చర్యలు

ఎమ్మెల్యే పరిటాల సునీత

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

ఆసుపత్రికి వచ్చిన రోగులకు సరైన వైద్యం అందించకపోతే చర్యలు తప్పవని ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. రామగిరిలోని పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్‌లో గురువారం ఎమ్మెల్యే వైద్యులతో సమావేశం నిర్వహించారు. చెన్నేకొత్తపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో పరిణామాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వ హయాంలో రూ. కోట్లు ఖర్చు చేసి ఆసుపత్రి నిర్మించడంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించామని, సిబ్బందిని కేటాయించామన్నారు. అయినా రోగులకు సరైన వైద్య సేవలు అందకపోవడం ఏంటని ప్రశ్నించారు. చిన్న వాటికి కూడా అనంతపురం, ధర్మవరం ఆసుపత్రులకు రెఫర్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో విద్యుత్ వోల్టేజీ సమస్య ఉందని ఎమ్మెల్యేకు వివరించారు. ఇకపై ఇక్కడ రోగులు ఇబ్బంది పడితే మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే హెచ్చరించారు.



చెన్నేకొత్తపల్లి సిహెచ్‌సి సిబ్బందితో సమావేశమైన ఎమ్మెల్యే పరిటాల సునీత

నేడు క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచ్

ప్రజాశక్తి-మడకశిర

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అభిమన్యు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఆధ్వర్యంలో కొన్ని రోజులుగా ఎంఎస్ఆర్ జిటిఎస్ ఇండిపెండెన్స్ డే లెదర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నాకౌట్ తరహాలో జరుగుతున్నాయి. టోర్నీలో మొత్తం 8 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్ మ్యాచ్‌కు హెచ్‌సిఎ, కిమల్ జట్లు చేరాయి. శుక్రవారం ఉదయం 8.30 గంటలకు ఈ రెండు జట్లు తలపడతాయి. విన్నర్స్ జట్టుకు రూ. 15వేల నగదు ట్రోఫీ, రన్నర్స్ జట్టుకు రూ. 10 వేల నగదు ట్రోఫీ, బెస్ట్ బ్యాట్స్‌మెన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులను ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రదానం చేస్తారని తెలిపారు.

విద్యార్థి సంఘాలపై నిషేధం సిగ్గుచేటు : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

పాఠశాలల్లోకి విద్యార్థి సంఘాలకు అనుమతి లేదని చెప్పడం సిగ్గుచేటు అని ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రతులను దహనం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఈరేష్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో ప్రభుత్వ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి, విద్యారంగ సమస్యలు బయటికు పొక్కకుండా ఉండడానికే కూటమి ప్రభుత్వం ఇలాంటి సర్క్యులర్ ఇచ్చిందని, ఇది ప్రజాస్వామ్య స్వేచ్ఛను హరించడమే అన్నారు. విద్యార్థులు కూడా తమ స్వేచ్ఛను కోల్పోతారన్నారు. ఈ ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల వ్యాపారం, అన్యాయాలను బయటకు తీసే అవకాశం లేకుండా పోతుందన్నారు. దీంతో వారు మరింత దోపిడీకి పాల్పడే అవకాశం ఉందన్నారు. కావున ఆ ఉత్తర్వులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రవణ్, అనిల్, ప్రభు, పవన్, హేమంత్, ప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉత్తర్వులను దహనం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

టిడిపి నాయకుల విజయోత్సవ సంబరాలు

ప్రజాశక్తి-మడకశిర

కడప జిల్లాలో జరిగిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు భారీ విజయం సాధించడం పట్ల గురువారం పట్టణంలో ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక జ్యోతిరావ్ పూలే సర్కిల్‌లో పెద్ద ఎత్తున టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ నరసింహరాజా, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, నాయకులు భక్తర్, తిమ్మరాజు, బేగార్లపల్లి రవి, చెరువు సంఘం అధ్యక్షులు హనుమంతగౌడ్, పుల్లయ్య, మారుతిరెడ్డి, రేషన్ డీలర్లు తలారి సోము, జాజప్ప, రవి, రిజ్వాన్, ఓం ప్రకాష్ రవి, శ్రీనాథ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎలుగుబంటి దాడిలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-కుందుర్పి

ఎలుగుబంటి దాడి చేయడంతో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం కుందుర్పిలో చోటుచేసుకుంది. వివరాలు.. కుందుర్పికి చెందిన మాల పెన్నోబులేశప్ప సీతాఫలాల కోసం మండలంలోని చిన్న ఎర్రగొండ వద్దకు వెళ్లాడు. ఆ సమయంలో ఓ ఎలుగుబంటి అతడిపై దాడి చేసింది. దీంతో అతడు కేకలు వేయడంతో సమీపంలో మేకలు కాస్తున్న కాపరులు బిగ్గరగా అరుస్తూ అటు వైపు వెళ్లారు. దీంతో ఎలుగుబంటి అక్కడి నుంచి పారిపోయింది. అయితే ఎలుగు బంటి దాడిలో పెన్నోబిలేశప్ప తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని పెన్నోబిలేశప్పను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.



ఎలుగుబంటి దాడిలో గాయపడిన పెన్నోబులేశప్ప



హర్ ఘర్ తిరంగా ర్యాలీ చేపట్టిన కూటమి నాయకులు

హర్ ఘర్ తిరంగా ర్యాలీ

అగళి : పంద్రాగస్టు సందర్భంగా గురువారం అగళిలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ చేపట్టారు. జడ్పిటిసి ఉమేష్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్‌యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జయప్ప, నరసింహప్ప, దొడ్డ రంగయ్యగౌడ్, విక్టోరియా రాణి, బూతరాజు, నాగరాజు, లింగరాజు, శివన్న, రవీంద్ర, మంజునాథ్, చేతన్, తదితరులు పాల్గొన్నారు.

నీటి వృథాను అరికట్టాలి

రొద్దం : సాగు నీటి సంఘం అధ్యక్షులు, మండల అధికారులతో గురువారం కలెక్టర్ టిఎస్. చేతన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సాగునీటి సంఘం అధ్యక్షులు తరచూ చెరువులను పర్యవేక్షించాలన్నారు. నీరు వృథా కాకుండా నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధికారులు, సాగునీటి సంఘం అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన సాగు నీటి సంఘం అధ్యక్షులు

కార్యకర్తలకు అండగా ఉంటా : ఎంపి

ప్రజాశక్తి-అగళి

పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఎంపి బికె.పార్థసారథి భరోసా ఇచ్చారు. అగళిలో టిడిపి సీనియర్ నాయకులు కమ్మరి శివన్న నూతన గృహప్రవేశానికి గురువారం ఎంపి బికె. పార్థసారథి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి ఎప్పుడూ అండగా ఉంటానని, ఏ కార్యక్రమానికి పిలిచినా హాజరవుతానని తెలిపారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్ కామరాజు, ఎంపిపి రేణుక కామరాజు, మండల కన్వీనర్ తిప్పేస్వామి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్‌కు మంత్రి సన్మానం

ప్రజాశక్తి-పెనుకొండ

రాష్ట్ర సగర(ఉప్పర)కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణను మంత్రి సవిత గురువారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మంత్రికి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, నాయకులు భానుకీర్తి, రంగేపల్లి సర్పంచి నర్సింహమూర్తి, పట్టణ కన్వీనర్ శ్రీరాములుయాదవ్, ఉప్పర కులస్తులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణను అభినందిస్తున్న మంత్రి సవిత

కృష్ణా జలాలతో చెరువులన్నీ నింపుదాం



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

అధికారుల సమీక్ష సమావేశంలో బాలయ్య

ప్రజాశక్తి - హిందూపురం

హిందూపురం నియోజకవర్గంలోని లేపాక్షి, హిందూపురం పట్టణంతోపాటు రూరల్ పట్టాల వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువులకు హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని హెచ్ఎన్ఎస్ఎస్ ఇంజనీర్లకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశించారు. ఈ మేరకు ఆయన గురువారం సాయంత్రం హెచ్ఎంఎస్ఎస్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై వారు చర్చించారు. అదేవిధంగా చిలమత్తూరు మండలానికి ఎత్తిపోతల పథకం ద్వారా హంద్రీనీవా జలాలను తీసుకెళ్లడానికి డి పి ఆర్ సిద్ధం చేయాలని ఆదేశించారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి అవసరం మేరకు కృష్ణా జలాలను కాలువల ద్వారా మళ్లించి చెరువులన్నీ నింపాలన్నారు. భూగర్భ జలాలు పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు సాగునీరు అందించడానికి అవసరమైన పిల్ల కాలువలు, చెక్ డ్యాంల నిర్మాణాల కోసం చర్యలు తీసుకోవాలని ఇంజనీర్లకు సూచించారు. అనంతరం అటవీశాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో టిడిపి అధికారంలో ఉన్న సమయంలో సూరప్పకుంట సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరిగిందనిఅయితే 2019లో ప్రభుత్వం మారడంతో ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని చెప్పారు. సూరప్పకుంట అభివృద్ధి కోసం డిపిఆర్‌లను సిద్ధం చేయాలని, ప్రభుత్వంతో చర్చించి ప్రత్యేక నిధులను తీసుకువస్తానని అన్నారు. సూరప్ప కుంటను సుందరంగా తీర్చిదిద్ది పట్టణవాసులకు అంకితం చేద్దామన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ ఆనంద్ కుమార్ తో కలిసి తహశీల్దార్లు వెంకటేశు, సౌజన్య లక్ష్మి, నాగరాజులతో రెవెన్యూ సమస్యలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను పరిష్కరించాలని నిర్దేశించారు. ఈ సమావేశంలో బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, పార్టీ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జేసీ, తదితరులు

పర్యావరణాన్ని కాపాడుదాం : జేసీ

పుట్టపర్తి అర్బన్ : వినాయక చవితి పర్వదినం సందర్భంగా మట్టి వినాయకులను పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పిలుపునిచ్చారు. ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్లో మట్టి ప్రతిమలతో పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ సహజ రంగులతో చేసిన మట్టి వినాయక ప్రతిమలతో వినాయక చవితి జరుపుకోవాలన్నారు.జల వనరులకు నష్టం కలిగించే పదార్థాల వినియోగం మానే విధంగా ప్రజలు సహకరించాలన్నారు. విగ్రహాల ఏర్పాటు సమయంలో అనుమతులు ఇవ్వడానికి సంబంధిత అధికారులు కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన మార్గదర్శకాలను అనుసరించాలన్నారు. . ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు సువర్ణ, మహేష్, ఆనంద్, డీఈవో కష్ణప్ప, డిఎఫ్ఒ చక్రపాణి, పర్యావరణ అధికారి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పులివెందులలో ప్రజాస్వామ్యం అపహాస్యం

ప్రజాశక్తి - హిందూపురం

అధికారాన్ని అడ్డుపెట్టుకొని పులివెందులలో జెడ్పిటిసి స్థానం కైవసం చేసుకుని ప్రజాస్వామ్యం గెలిచిందని బాలకృష్ణ గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని వైసీపీ మైనార్టీ నాయకులు విమర్శించారు. ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను వారు ఖండిస్తూ గురువారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకులు జుబేర్, సుభాన్ సాబ్, పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు ఫైరోస్ ఖాన్ మాట్లాడుతూ పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయా అని ప్రశ్నించారు. అక్కడి ఓటర్లు పోలీసుల కాళ్ళ పట్టుకొని తమ ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రాధేయపడినప్పటికీ పోలీసులు అనుమతించలేదన్నారు. పులివెందుల జెడ్పిటిసి ఎన్నికలు ఏ విధంగా జరిగాయో, అధికార పార్టీ అధికారాన్ని ఎలా దుర్వినియోగం చేసిందో దేశం మొత్తం చూసిందన్నారు. బాలకృష్ణ హ్యాట్రిక్ ఎమ్మెల్యే అని గొప్పలు చెప్పుకోవడం కాదు పట్టణంతో పాటు నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. పట్టణ మైనార్టీలకు తల మానికంగా ఉన్న జామియా మసీదు కమిటీ ఎన్నికలు సైతం జరగకుండా టిడిపి నేతలు అడ్డుకుంటున్నారని, అడ్డుపడకుండా సజావుగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని చెప్పారు.



విలేకరులతో మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

నగరాభివృద్ధిలో మాస్టర్ ప్లాన్ కీలకం

ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అభివృద్ధి చెందుతున్న నగరాల్లో సమగ్రాభివద్ధి జరగాలంటే మాస్టర్ ప్లాన్ కీలకమని ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. గురువారం నాడు జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అనంతపురం, హిందూపురం పట్టణాభివృద్ధి సంస్థ(అహుడా) పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న అభివద్ధి, మాస్టర్ ప్లాన్, లేఅవుట్ల రిజిస్ట్రేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్)పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న నగరాల్లో సమగ్ర అభివృద్ధి జరగాలంటే మాస్టర్ ప్లాన్ కీలకమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మెట్రోపాలిటన్ ప్రాంతాలు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రూల్స్, 2018 నిబంధనల ప్రకారం అనంతపురం-హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలోని కళ్యాణదుర్గం, రాయదుర్గం, గుత్తి పురపాలక సంఘం పరిధి డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్లను రూపకల్పన చేసిందన్నారు. దీనిపై ప్రజా అభిప్రాయాల సేకరణ, పూర్తి అవగాహన కలిగించాలన్నారు. రవాణా, రహదారి విస్తరణ, మౌలిక సదుపాయాల ప్రణాళిక, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలను కలిగి ఉండి, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నగర రూపకల్పనకు దోహదపడుతుందన్నారు. ఈ సమావేశంలో ప్లానింగ్ అధికారి ఇషాక్, సెక్రటరీ రామకృష్ణారెడ్డి ఇంజినీరింగ్ విభాగం అధికారులు దుష్యంత్, హరీష్, రేవంత్ ప్రసాద్ రమేష్ పాల్గొన్నారు.

అహుడా నిధులతో గుడ్డం కోనేరు అభివృద్ధి చేస్తాం



కోనేరును పరిశీలన చేస్తున్న మునిసిపల్ చైర్మన్ రమేష్ కుమార్

ప్రజాశక్తి హిందూపురం

పట్టణంలో ఉన్న గుడ్డం కోనేరును అహుడా నిధులతో అభివృద్ధి చేస్తామని మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక కోనేరును మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునతో కలిసి ఆయన పరిశీలించారు. ప్రతి సంవత్సరం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పుర ప్రజలు గుడ్డం కోనేరులో చేపడతారన్నారు. దీనిని మరింత అభివృద్ధి చేయాలని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి తీసుకెళ్లామన్నారు. బాలకృష్ణ వెంటనే స్పందించి ఆహుడా అధికారులతో చర్చించారని వారు కోనేరు సమగ్ర అభివృద్ధి కోసం రూ. 1.50 కోట్లు నిధులను వెంటనే విడుదల చేశారన్నారు. బాలకృష్ణ చేతుల మీదుగా పనులకు సంబంధించి శుక్రవారం భూమి పూజ చేసి వెంటనే ప్రారంభిస్తామన్నారు. వచ్చే వినాయక నిమజ్జనానికి కోనేరును సర్వ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను చేపట్టనున్న ఎంజీఎం మైదానాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, కౌన్సిలర్ రాఘవేంద్ర, టిడిపి నాయకులు దుర్గ నవీన్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక నాయకులపై బాలయ్య ఫైర్..?

సీరియస్ యాక్షన్ ఉంటుందంటూ చర్చ

ప్రజాశక్తి - చిలమత్తూరు

హిందూపురం నియోజక వర్గం పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే బాలయ్య, స్థానిక నాయకులపై ఫైర్ అయినట్లు సమాచారం. ముగ్గురు స్థానిక నాయకులు బాలయ్య పేరు చెప్పి అక్రమాలకు పాల్పడినట్లు బాధితు నేరుగా బాలయ్యకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీంతో బాలయ్య ఆ నాయకుల తీరుపై ఫైర్ అయినట్లు తెలుస్తుంది. బాధితులకు న్యాయం చేయాలని బాలయ్య సూచించిన వారికి న్యాయం చేయక పోగా బెదిరించినట్లు సొంత పార్టీ నాయకులే వ్యాఖ్యానిస్తున్నారు. అయితే ఆ బాధితులు ఎవరు? వారికి ఏం అన్యాయం జరిగింది అన్నది తెలియాల్సుంది. పార్టీ నుండీ ఆ ముగ్గురుని తీసేస్తారని చర్చ సాగుతుంది.

చికెన్ సెంటర్ నిర్వాహకులకు నోటీసులు

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి పట్టణంలో చికెన్ సెంటర్ నిర్వాహకులకు మున్సిపల్ అధికారులు గురువారం నోటీసులు జారీ చేశారు. ఈసందర్భంగా కమిషనర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాలతో పట్టణంలో మాంసం అమ్మరాదని నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. చికెన్ సెంటర్, కబాబ్ సెంటర్‌తో పాటు అన్ని మాంసపు దుకాణాలకు మున్సిపల్ చట్టం 1965 - సెక్షన్ 281, 284, 285 ప్రకారం ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పట్నం ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

గిరిజన మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన కదిరి మండలం పట్నం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజశేఖర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన గురువారం పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ బాధ్యతయుతమైన పోలీస్ శాఖలో ఎస్సైగా పనిచేస్తున్న రాజశేఖర్ ఓ కేసు విషయంలో వచ్చిన షెడ్యూల్డ్ కులానికి చెందిన గిరిజన మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారుపట్నం ఎస్ఐ రాజశేఖర్ ను విధుల నుంచి తొలగించడమే గాక,అతనిపై కఠిన చర్యలు తీసుకుని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి నాయక్, గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర యువజన అధ్యక్షులు ఇస్లావత్ హనుమంతు నాయక్, దుర్గాప్రసాద్, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి హిందూపురం

హిందూపురం రూరల్ మండలం తూముకుంట పంచాయతీ కార్యాలయ ప్రహరీ నిర్మాణానికి సర్పంచి రత్నమ్మ చిన్న వీరప్ప గురువారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ కార్యాలయానికి ప్రహరీ లేకపోవడంతో అధికారులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. మండల గ్రాంట్ రూ. 3 లక్షల వ్యయంతో గోడ నిర్మాణం చేపట్టామన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న సంపద సృష్టి కేంద్రం ఆవరణంలోఉన్న కంప చెట్లను జెసిబి ఎంతో తొలగించి, మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ సంజీవ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

20 లోపు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

శ్రీ సత్య సాయి జిల్లాలోని అర్హత ఉండి అన్నదాత సుఖీభవ పి.యం. కిసాన్ పథకము ద్వారా నిధులు జమకానీ రైతులు ఈనెల 20 లోపు దరఖాస్తు చేసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా వ్యవసాయ అధికారి వైవి సుబ్బారావు కోరారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పథకములో యస్‌పిసిఐ లింక్ లేని రైతులకు నిధులు జమకాలేదని అలాంటి రైతులు సంబందిత బ్యాంకులకు వెళ్లి యన్.పి.సి.ఐ. లింక్ చేయించుకోవాలని కోరారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

చేనేత కార్మికులకు నష్ట పరిహారం అందజేస్తాం : ఆర్డీవో

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

వర్షాల వల్ల నష్టపోయిన చేనేత కార్మికులకు నష్టపరిహారం అందజేస్తామని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఈ మేరకు ఆయన తో పాటు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, తహశీల్దార్ సురేష్ బాబు తదితరులు గురువారం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ, దుర్గా నగర్ కాలనీలో గల చేనేత కార్మికులగృహాలను పరిశీలించారు. మగ్గం నేస్తున్న గుంతలో నీరు చేరిన దృశ్యాలను చూశారు. అనంతరం ఆర్డీవో మహేష్ మాట్లాడుతూ చేనేత కార్మికుల నష్టాన్ని నివేదికగా తయారుచేసి జిల్లా అధికారులకు తెలిపి, యుద్ధ ప్రాతిపదికన న్యాయం చేకూర్చుతామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు..



స్వీపర్లతో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

సిఐటియులో చేరిక

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేస్తున్న పలువురు స్వీపర్లు, కార్మికులు సిఐటియు అనుబంధ సంఘం ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సిఐటియులో చేరారు. గురువారం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్, జిల్లా నాయకులు వి.రామిరెడ్డి, కార్మికులకు సిఐటియు జెండా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. అనంతరం ఏటీఎం నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సూపర్ స్పెషాల్టీలో విధులు నిర్వహిస్తున్న స్వీపర్స్ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామన్నారు. పెండింగ్ వేతనాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు బీమా వర్తింపజేయాలన్నారు. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ప్రతి నెలా 5వ తేదీలోపు వేతనాలు ఇవ్వాలన్నారు. కనీస వేతనం రూ.18,500 ఇవ్వాలన్నారు. కార్మికుల సంఖ్యను పెంచి ఉన్న వారిపై పనిభారం తగ్గించాలన్నారు. ఈ సమస్యలపై కలెక్టర్ చొరవ తీసుకుని పరిష్కరించాలన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాజమౌళి, నగర అధ్యక్ష, కార్యదర్శులు వెంకటనారాయణ, ముత్తుజ, భగత్ సింగ్ ఆటో నగర అధ్యక్ష కార్యదర్శులు అజాం, ఎన్టీఆర్ శీనా, ఆదినారాయణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, నాగేంద్ర పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్‌తో ప్రయోజనం : ఎమ్మెల్యే బాలకృష్ణ



సోలార్ విద్యుత్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలకృష్ణ

ప్రజాశక్తి - హిందూపురం

సోలార్ విద్యుత్ ద్వారా వినియోగదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. నియోజకవర్గంలో రెండు రోజులు పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హిందూపురం మండలం పూలకుంటలో ఇంటిపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూర్య ఘర్ పథకం కింద కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సోలార్ ద్వారా విద్యుత్ ప్రతి ఇంటికి అందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఒక కిలో వాట్ అయితే రూ.30 వేలు, రెండు కిలోవాట్ల విద్యుత్ కు రూ. 50 వేలు మూడో కిలోవాట్ల విద్యుత్తు కు రూ.78 వేలు సబ్సిడీ అందిస్తున్నాయని చెప్పారు. దీనితోపాటు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అయితే రూ.20 వేలు, ఎస్సీ ఎస్టీలకు సబ్సిడీలను అందిస్తుందని ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించాలని సూచించారు. ఇళ్లపై సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవడంతో కాలుష్య నివారణ కూడా జరుగుతుందన్నారు. ఒక యూనిట్ కు రూ.2.90 పైసలు వినియోగ దారులకు విద్యుత్ శాఖ చెల్లిస్తుందని చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయంలో సైతం సోలార్ విద్యుత్ వాడకాన్ని పెంచు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మంజునాథ్, విద్యుత్ శాఖ అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఉచిత ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి - కొత్తచెరువు

2025-26 సంవత్సరానికి గాను ప్రైవేటు ఆన్ ఎయిడెడ్ పాఠశాలలో ఉచితంగా ప్రవేశానికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈఓ 1 సోమశేఖర్ నాయుడు, ఎంఈఓ 2 జయచంద్ర తెలిపారు. పేద విద్యార్థులకు 25శాతం మేర ఒకటో తరగతిలో ప్రవేశానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. అనాథలు హెచ్ఐవి భాధిత పిల్లలు దివ్యాంగులు ఎస్సీ ఎస్టీ మైనార్టీలు ఓసీలు అర్హులన్నారు. ఆగస్టు 20 వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్, రేషన్ కార్డ్, జాబ్ కార్డ్ దరఖాస్తుకు జత చేయాలన్నారు. పాఠశాలకు 5 కిలోమీటర్ల లోపు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆగస్టు 25వ తేదీ లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

రైతుల సంక్షేమానికి కృషి : కందికుంట



ట్రాక్టర్ ర్యాలీ సందర్భంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి - కదిరి టౌన్

రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడతగా రైతులకు రూ. 7వేలు జమచేసింది.దీంతో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ నాయకత్వంలో రైతులు హర్షవ్యక్తం చేస్తూ గురువారం కదిరి పట్టణంలోని పివిఆర్ గ్రాండ్ నుండి కాలేజీ కూడలి వరకు 400 ట్రాక్టర్ల తో విజయోత్సవ భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా అన్నదాతలు, కూటమి నాయకులు తరలివచ్చారు. మూడు కిలోమీటర్ల మేర ట్రాక్టర్ల భారీ ర్యాలీ సాగింది. అనంతరం అంబేద్కర్ కూడలి వద్ద రైతన్నలను ఉద్దేశించి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఖజానా లేదని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల హామీలు అమలు చేయలేరనే భ్రమల్లో వైసిపి నేతలు ఉన్నారన్నారు. కదిరిలో ట్రాక్టర్ల ర్యాలీ చూసి జగనన్న వెన్నులో వణుకు పుట్టి ఉంటుందని వ్యాఖ్యానించారు. హంద్రీనీవా కాలువలు ద్వారా ప్రతి చెరువుకు నీరు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రంలో మాజీ ఎమ్మెల్యే పార్థ సారథి, టీడీపీ నాయకులు పివి పవన్ కుమార్ రెడ్డి, మాజీ మహిళా కమిషన్ సభ్యురాలు పర్వీన్ భాను, రాజశేఖర్ బాబు, బాబయ్య, గంగయ్య నాయుడు, పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ ,టీడీపీ నాయకులు తిరుపాలు యాదవ్ కూపేంద్ర రెడ్డి ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'మీ సమస్య మా బాధ్యత'

ప్రజాశక్తి - బత్తలపల్లి

15 రోజులుగా టిడిపి ధర్మవరం ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మీ సమస్య - మా బాధ్యత కార్యక్రమము క్లస్టర్ - 004 లో ముగిసింది. గురువారం బత్తలపల్లి హెడ్ క్వార్టర్ లోని సచివాలయం -2 పరిధిలో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ గత పక్షం రోజులుగా క్లస్టర్ పరిధిలోని అన్ని గ్రామాలలో నాయకుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామన్నారు. క్లస్టర్ పరిధిలో దాదాపు 1500 వందల సమస్యల పైన వినతులను ప్రజలు అందజేశారన్నారు. అందులో అత్యధికంగా బత్తలపల్లి హెడ్ క్వార్టర్ నుండి దాదాపు 500 సమస్యలపై అర్జీలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమములో కన్వీనర్ గోనుగుంట్ల నారాయణ రెడ్డి క్లస్టర్ ఇన్‌ఛార్జి నెట్టెం రమణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూటి సత్యనారాయణ, గోనుగుంట్ల అమర్నాథ్ చౌదరి, సుబ్బారాయుడు, యూనిట్ ఇంచార్జ్ బత్తల మనోజ్, జక్కంపూటి నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

మాతృభాషపై మమకారం పెంచుదాం



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి హిందూపురం

మారుతున్న కాలానుగుణంగా నేటి విద్యార్థులకు మాతృబాషపై మమకారం పెంచుదామని కవులు, రచయితలు పేర్కొన్నారు. అఖిలభారత ఫ్రీడం ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ సౌజన్యంతో ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో తెలుగు భాష చైతన్య పోటీలను విద్యార్థులకు గురువారం పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ పోటీలలో పట్టణంలో వివిధ పాఠశాలల నుండి 5వ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దేశభక్తి, జాతీయ సమైక్యత, దేశ సుస్థిరత, మతసామరస్యం, పరమత సహనం, సోదర భావం, వసుదైక కుటుంబ నిర్మాణం పై కథలు, కవితలు, రచనలు, వ్యాసాలు, చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, జిల్లా రచయితల సంఘం హిందూపురం అధ్యక్షులు కల్లూరు రాఘవేంద్రరావు, ప్రముఖ న్యాయవాది ఇందాద్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, మెమోటోలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ సంబరాలను పురస్కరించుకొని విద్యార్థుల్లో తెలుగు భాష పై చైతన్యాన్ని తీసుకురావడానికి చేసిన కృషి అభినందనీయమన్నారు. నేడు ప్రతి ఒక్కరూ ఆంగ్ల భాష పై మక్కువ చూపించి మాతృభాషను మర్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛంద సంస్థలు, తెలుగు భాషాభిమానులు ముందుకు వచ్చి విద్యార్థులకు మాతృభాషపై మమకారాన్ని పెంచే కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి విజయ కుమారి, తెలుగు ఉపాధ్యాయులు తిరుపతయ్య, ఇలాహి, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య చర్యలు చేపట్టిన పంచాయతీ సిబ్బంది

కొడికొండలో మురుగునీరు తొలగింపు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి - చిలమత్తూరు

మండలలోని కొడికొండ గ్రామంలో రోడ్ల పై పేరుకుపోయిన మురుగునీటిని గురువారం తొలగించారు. బుధవారం ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన " అస్తవ్యస్తంగా పారిశుధ్య వ్యవస్థ" అనే శీర్షికన వెలువడిన కథనానికి అధికారులు స్పందించారు.కొడికొండ పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర, కొడికొండ గ్రామంలోని రోడ్లపై పేరుకుపోయిన మురుగునీటిని తొలిగించేందుకు చర్యలు చేపట్టారు. ఈ చర్యతో గ్రామంలో కొంతమేరకు పరిశుభ్రత నెలకొందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

అత్యాచార నిందితుడికి రిమాండ్

ప్రజాశక్తి - తనకల్లు

మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి గర్భవతిని చేసిన మండల పరిధిలోని మండల వారి పల్లి గ్రామానికి చెందిన నిందితుడిని పోక్సో కేసు కింద రిమాండ్‌కు తరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా కదిరి డిఎస్పితో పాటురూరల్ సీఐ నాగేంద్ర, తనకల్లు ఎస్ఐ, గోపి తదితరులు గ్రామంలో గురువారం పర్యటించారు. గ్రామస్తులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిందితుడిని పోక్సో చట్టం కింద రిమాండ్‌కు పంపించామని చెప్పారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా సంఘ విద్రోహ నేరాలకు పాల్పడినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, గ్రామస్తులు, పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - బుక్కపట్నం

రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన మండల పరిధిలోని పాముదుర్తి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త వెంకటరామిరెడ్డి కుటుంబసభ్యులను మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ మేరకు ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ పరంగా అండగా ఉంటామని చెప్పారు.

నేడు స్త్రీ శక్తి పథకంను ప్రారంభించనున్న మంత్రి

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

ప్రభుత్వం మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్న స్త్రీ శక్తి పథకాన్ని రాష్ట్ర చేనేత శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ శుక్రవారం ప్రారంభిస్తారని జిల్లా ఆర్టీసీ రవాణాశాఖ అధికారి మధుసూదన్ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం సాయంత్రం ఆర్టీసీ బస్టాండులో మంత్రి ఈ పథకాన్ని ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. జిల్లా వ్యాప్తంగా 320 బస్సులలో మహిళలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించబడుతుందన్నారు. మహిళా ప్రయాణికుల రద్దీబట్టి అదనపు బస్సులు నడుపుతామన్నారు.ఆధార్ కార్డ్, ఓటర్ ఐడి, రేషన్ కార్డు తదితర గుర్తింపు కార్డులు ఏదో ఒకటి చూపించి ప్రయాణించవచ్చన్నారు.

వర్షాలకు నష్టపోయిన చేనేతలకు న్యాయం చేయాలి

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన చేనేతలను ఆదుకోవాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన నియోజకవర్గ సమస్యల మీద కలెక్టర్ టి.ఎస్.చేతన్‌ను గురువారం ు కలిశారు. వర్షాల వలన జరుగుతున్న నష్టం గురించి కలెక్టర్ కు వివరించారు. ధర్మవరం పట్టణంలో గత 7 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు కాలనీలలోకి నీరు చేరిందన్నారు. చేనేత కుటుంబాల ఇళ్లలోకి నీరు వచ్చి మగ్గాల్లోకి వర్షపునీరు చేరి చీరల తయారీకి వాడే వార్పు, సప్పూరి, జరీ పూర్తిగా దెబ్బతిందన్నారు. ఇందిరమ్మ కాలనీ, సత్యసాయి నగర్ లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉందన్నారు. చేనేత కుటుంబాలు దీనస్థితి పరిస్థితి గుర్తించి. ప్రభుత్వం నుంచి వర్షాకాల భృతితో పాటు నిత్యావసర సరుకులు అందించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీరామ్ చెప్పిన అంశాల మీద కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత అధికారుల ద్వారా నివేదికలు తెప్పించుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్, సందా రాఘవ, మాధవరెడ్డి, బీమినేని ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు


ప్రజాశక్తికి
45వ వార్షికోత్సవం,
మరియు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
శేషారెడ్డి
తహశీల్దార్
పుట్లూరు మం..
శాంతి
మండల సర్వేయర్
పుట్లూరు మం..
గురువిష్ణు
సర్వేయర్, పుట్లూరు
సాదిక్
సర్వేయర్, చెర్లోపల్లి
బాబాఫక్రుద్దీన్
సర్వేయర్, బాలాపురం
శ్రీనివాసరెడ్డి
సర్వేయర్, కందికాపుల
విద్యాభారతి
సర్వేయర్, కడవకల్లు
ఆనంద్ కుమార్
సర్వేయర్, మడ్డిపల్లి
అమర్‌నాథ్
సర్వేయర్, కుమ్మనమల
భార్గవి
సర్వేయర్, అరకటివేముల
బాబు
సర్వేయర్, కామటికుంట్ల
హైదర్ అలి
సర్వేయర్, యస్.గూడూర్
కార్తిక్
సర్వేయర్, తక్కెలపల్లి
మనోహర్
సర్వేయర్, మడుగుపల్లి
అనంత్
సర్వేయర్, ఎలుట్ల
రెవెన్యూ కార్యాలయ సిబ్బంది-పుట్లూరు మం॥


స్వాతంత్ర్య దినోత్సవ
మరియు
ప్రజాశక్తికి 45వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ ఎమ్.ఎస్.రాజు గారు
ఎమ్మెల్యే మడకశిర, టిటిడి బోర్డుమెంబర్
శ్రీ కోనంకి గంగారాం గారు
అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి
అభివృద్ధి కమిటీ మెంబర్
టిడిపి సీనియర్ నాయకులు
జిల్లా ప్రజలకు, అధికారులకు, మిత్రులకు,
ప్రజాప్రతినిధులకు అభిమానులకు,
"స్వాతంత్ర్య దినోత్సవ" శుభాకాంక్షలు
మరియు
ప్రజల పక్షాన పోరాటం చేస్తూ..
ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గదర్శిగా
ఉన్న "ప్రజాశక్తి" దినపత్రికకు 45వ
వార్షికోత్సవం శుభాకాంక్షలు.
శ్రీ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ గారు
అనంతపురం అర్బన్ శాసన సభ్యులు.
డాక్టర్ నలుబోలు మధు రాయల్
దత్తాత్రేయ దేవాలయం ధర్మకర్త, రియల్టర్
ఆజాద్ నగర్, అనంతపురం. సెల్:9440926646
నలుబోలు శ్రీలక్ష్మి
40వ డివిజన్ కార్పొరేటర్
అనంతపురం నగర పాలక సంస్థ


ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవం,
మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
ఉత్తమ విద్యాబోధన!
మంచి క్రమశిక్షణ!!
అత్యుత్తమ ఫలితాలు!!!
కళల కాణాచి
పెనుకొండలో
శ్రీసత్యసాయి విద్యాసంస్థలను
నెలకొల్పి, విద్యాభివృద్ధికి కృషి
చేస్తున్న గౌరవనీయులు శ్రీ బాలాజీ
విద్యాసంస్థల అధినేత డా. వల్లె రఘునాథ్‌రెడ్డి
గారికి, విద్యాసంస్థల ఛైర్మన్
శ్రీ వల్లె వెంకట క్రిష్ణకిషోర్‌రెడ్డి గారికి,
అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు,
విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు
డా. వల్లె రఘునాథ్‌రెడ్డి
డా. వల్లె వెంకటక్రిష్ణారెడ్డి
వల్లె సింధూర
Dr.V.Adisesha Reddy
MA.,B.Ed,Ph.D, Principal
Sri Satya Sai Degree College,
Penukonda.
S.Kesavaiah
MA., (Lit)B.Ed., A.O.
Sri Satya Sai Group of
Institutions, Penukonda.
P.N. Gangadhar
M.A., M.Ed.,
Principal, Sri Satya Sai Junior
College, Penukonda.
శ్రీసత్యసాయి జూనియర్, డిగ్రీ కళాశాల
పెనుకొండ


స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ప్రజాశక్తి
దినపత్రిక
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
45వ వార్షికోత్సవం
జిల్లా ప్రజలకు, అధికారులకు, మిత్రులకు అభిమానులకు,
"స్వాతంత్ర్య దినోత్సవ" శుభాకాంక్షలు మరియు
ప్రజల పక్షాన పోరాటం చేస్తూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి మార్గదర్శిగా
ఉన్న "ప్రజాశక్తి" దినపత్రికకు 45వ వార్షికోత్సవం శుభాకాంక్షలు.
కోగటం వేణుగోపాల్‌రెడ్డి, M.Tech
మున్సిపల్ కాంట్రాక్టర్ అనంతపురం


స్వాతంత్ర్య దినోత్సవ,
ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు...
అన్ని వర్గాల ప్రజల
అధరాభిమానాలు చూరగొంటూ..
45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
"ప్రజాశక్తి" దిన పత్రికకు, అభిమానులు, సిబ్బందికి
శుభాకాంక్షలు. మరియు
స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు.
వ్యవసాయశాఖ కార్యాలయం
సిబ్బంది-తాడిపత్రి


ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవం,
మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
అలివేలమ్మ
ఎం.పి.డి.ఓ
పుట్లూరు మం..
శివప్రసాద్
ఈ.ఓ.ఆర్.డి
పుట్లూరు మం..
బి.శివకేశవ రెడ్డి
పంచాయితీ కార్యదర్శి
యస్.గూడూరు
వసుంధర
పంచాయితీ కార్యదర్శి
కందికాపుల
వై.ఈశ్వరమ్మ
పంచాయితీ కార్యదర్శి
కడవకల్లు
సంధ్య
పంచాయితీ కార్యదర్శి
పుట్లూరు
యమ్.పెద్దన్న
పంచాయితీ కార్యదర్శి
కుమ్మనమల
కె.ఓబులేసు
పంచాయితీ కార్యదర్శి
వెల్లుట్ల
అబిదుల్లా
పంచాయితీ కార్యదర్శి
కోమటికుంట్ల
పి.శ్రీనివాసులు
పంచాయితీ కార్యదర్శి
చెర్లోపల్లి
క్రిష్ణవేణి
పంచాయితీ కార్యదర్శి
సూర్యపల్లి
సుధాకర్ రెడ్డి
పంచాయితీ కార్యదర్శి
తక్కల్లపల్లి
బి.పి.ఒ.సురేష్
పంచాయితీ కార్యదర్శి
బాలాపురం
సోమశేఖర్
పంచాయితీ కార్యదర్శి
రంగరాజు కుంట
వినత కుమారి
పంచాయితీ కార్యదర్శి
అరకటివేముల
గంగాదేవి
పంచాయితీ కార్యదర్శి
సి.వెంగన్నపల్లి
అనూష
పంచాయితీ కార్యదర్శి
మడుగుపల్లి
జయచంద్ర
పంచాయితీ కార్యదర్శి
చాలివేముల
బాబయ్య
పంచాయితీ కార్యదర్శి
ఎ.కొండాపురం
మల్లికార్జున
పంచాయితీ కార్యదర్శి
జంగంరెడ్డిపేట
శ్రీ హర్ష
పంచాయితీ కార్యదర్శి
మద్దిపల్లి
ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది-పుట్లూరు మండలం